స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఎంపికైన క్రీడాకారులు

ఇందల్వాయి, అక్టోబర్ 4 : మండలంలోని ఎల్లా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన నలుగురు క్రీడాకారులు స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ హాకీ అకాడమీకి ఎంపికైనట్లు హెచ్ఎం చంద్రశేఖర్ బుధవారం తెలిపారు. వనపర్తిలో త్వరలో జరిగే హాకీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ పోటీలకు లౌడ్య అఖిల్, బోధన్ మల్లిఖార్జున్, లౌడ్య అరవింద్, మంగలి సంజీవ్ ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, సర్పంచ్ నరేశ్, ఎంపీటీసీ తలారి బాబు, ఉప సర్పంచ్ గొల్ల శ్రీనివాస్, వీడీసీ సభ్యులు బుధవారం అభినందించారు.

7న ఫుడ్ టెక్నాలజీ కోర్సులో చేరేందుకు స్పాట్ అడ్మిషన్లు

రుద్రూర్, అక్టోబర్ 4 : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఫుడ్ టెక్నాలజీ కోర్సుకు ఈ నెల 7న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు రుద్రూర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డాక్టర్ కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్‌లో ఎంపీపీ చదివి, ఎంసెట్ రాయని విద్యార్థులకు సైతం అవకాశం ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న పీజేటీఎస్ఏయూలో స్పాట్ అడ్మిషన్లు ఉంటాయని పేర్కొన్నారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలి

- జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 4 : జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. జడ్పీ కార్యాలయంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితా ఎల్లయ్యయాదవ్ అధ్యక్షతన బుధవారం స్థాయీ సంఘ సమావేశం నిర్వహించారు. ఎక్స్‌అఫిషియోగా జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పాల్గొని మాట్లాడారు. పలు శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అర్హులకు అందేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సమావేవంలో ప్రజాప్రతినిధులు, నాయకులు మాన్‌సింగ్, రవి, సుందర వరదరాజన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది

సమావేశంలో మాట్లాడుతున్న ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్

ఇందల్వాయి, అక్టోబర్ 4 : రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని, కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేస్తామని ఉమ్మడి జిల్లాల ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ అన్నారు. మండలంలోని నల్లవెల్లి సొసైటీ మహాజనసభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొసైటీ పరిధిలోని రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. సకాలంలో పంట రుణాలను చెల్లించి, వడ్డీ రాయితీ పొందాలని సూచించారు. రుణ

ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్

మాఫీలో ఏమైనా సందేహాలుంటే 7288894557 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో సొసైటీ పరిధిలో నూతన గోడౌన్‌లను నిర్మించామని అన్నారు. అనంతరం వడ్డీ, లాభ, నష్టాలను సీఈవో తేజాగౌడ్ చదివి వినిపించారు. సమావేశంలో సొసైటీ వైస్‌చైర్మన్ రమేశ్, డైరెక్టర్లు, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు

నగర అభివృద్ధిలో ఎమ్మెల్యే పాత్ర అనిర్వచనీయం

- సర్వసభ్య సమావేశంలో మేయర్ నీతూకిరణ్

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ నీతూకిరణ్

ఖలీల్‌వాడి, అక్టోబర్ 4 : నగర అభివృద్ధిలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా పాత్ర అనిర్వచనీయమని మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మేయర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, డిప్యూటీ మేయర్ ఇద్రిస్‌ఖాన్, మున్సిపల్ కమిషనర్ మకరంద్ పాల్గొనగా.. నగర అభివృద్ధిపై మేయర్ మాట్లాడారు. నగరంలోని మొత్తం 60 సమస్యలపై చర్చించి, 59 అంశాలను సభ్యుల పూర్తి మద్దతుతో ఆమోదించామని తెలిపారు. పదేండ్లుగా అభివృద్ధే లక్ష్యంగా, పార్టీలకతీతంగా డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీ హబ్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషిచేశారన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిగాల, కార్పొరేటర్లు

చెరువుల్లో చేపపిల్లల విడుదల

జక్రాన్‌పల్లి/ నిజామాబాద్ రూరల్, అక్టోబర్ 4 : మండల కేంద్రంలోని పెద్ద చెరువులో లక్షా 70 వేల చేపపిల్లలను ఎంపీపీ కుంచాల విమలారాజు బుధవారం విడుదల చేశారు. అనంతరం పలు గ్రామాలకు వంద శాతం రాయితీతో ప్రభుత్వం సరఫరా చేసిన 11 లక్షల 71 వేల చేపపిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, సర్పంచ్ చంద్రకళా బాలకిషన్, ఎంపీటీసీ రూపాల గంగారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు అక్బర్‌ఖాన్, తహసీల్దార్ ఎంఏ ఖలీం, ఎంపీడీవో బ్రహ్మానందం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మత్స్యశాఖ సిబ్బంది, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు. రూరల్ మండలంలోని మల్లారంలో ఉన్న నర్సింహ చెరువు, ఊర చెరువులో 4 లక్షల 40 వేల 600 చేపపిల్లలను ప్రజాప్రతినిధులు వదిలారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్ రావు, సర్పంచ్ నగేశ్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, నాయకులు సుధాకర్, గంగపుత్రుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్, ప్రధానకార్యదర్శి లింబన్న, సభ్యులు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో కంటి వైద్య శిబిరం

కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాల్మిక్ సిబ్బంది

కమ్మర్‌పల్లి,అక్టోబర్4: మండలంలోని బషీరాబాద్‌లో జీపీ కార్యాలయంలో జిల్లా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి జిల్లా కేంద్రంలో ఆపరేషన్లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సక్కారం అశోక్, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ ప్రతాప్‌గౌడ్, సిబ్బంది రవి, సర్గం నారాయణ, గంగాగౌడ్ పాల్గొన్నారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ

మోర్తాడ్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

మోర్తాడ్, అక్టోబర్ 4: మోర్తాడ్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ శివలింగు శ్రీనివాస్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అన్ని పండుగలను ప్రజలు ఘనంగా నిర్వహించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఏప్రభుత్వమూ చేయని రీతిగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీవో శ్రీధర్ మాట్లాడుతూ... మోర్తాడ్ మండలానికి 9780 బతుకమ్మ చీరలు వచ్చాయని, వీటిని అన్ని గ్రామాలకు పంపించామని చెప్పారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ లింగం, ఏపీవో ప్రమీల పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మోర్తాడ్, అక్టోబర్ 4: బాల్‌బ్యాడ్మింటన్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రుతిక, వైష్ణవి, శరణ్య, సాయినాథ్‌తోపాటు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్యామ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం పాఠశాలలో సన్మానించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ...ఆర్మూర్‌లో గతనెల 30 నుంచి ఈనెల 2వరకు నిర్వహించిన 42వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో నిజామాబాద్ బాలుర జిల్లా జట్టు ప్రథమస్థానంలో, బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయన్నారు. తిమ్మాపూర్ విద్యార్థులు జిల్లా తరపున ప్రతిభ చూపారని, జట్లను విజయపథంలో నడిపించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మామిడిపల్లికి చెందిన క్రీడాకారులు..

మాక్లూర్, అక్టోబర్ 4: ఈనెల 3 వరకు ఆర్మూర్‌లో నిర్వహించిన 42వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపిన జడ్పీహెచ్ఎస్ మామిడిపల్లికి చెందిన క్రీడాకారులు కూన రక్షిత్, రక్షితను సర్పంచ్ చింత మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొండ బాబు బుధవారం అభినందించారు. విద్యార్థులను ఎస్ఎంసీ చైర్మన్ నాందేవ్, వీడీసీ రాజు, శ్రీకాంత్, పీఈటీ భారతి, ఉపాధ్యాయులు అభినందించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad** agreed to accord Loan to **Orke Rajashekar** S/o Chinna Rajanna, Aged 32 Yrs, Occ:Business, R/o H.No.1-49, Lakkampally (V) Nandipet (M), Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Walved" and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Open Place of Dismantled House bearing GP No.1-57 (Assessment No.320965500061) admeasuring total site area of Plot 2808.00 Sq.fts or 312.00 Sq.Yds or 260.87 Sq.Mtrs situated at Lakkampally Village of Nandipet mandal, Nizamabad District within the limits of Gram Panchayat Lakkampally, Mandal Parishad Nandipet, District and Zilla Parishad Nizamabad, Regn.Dist Nizamabad and Regn.Sub Dist Armoor [Subject matter of the Gift (Settlement) Deed Document No.8323/2021 Dt.26.11.2021 SRO Armoor], **As Bounded by : North:**House of Allari Bhoomanna, **South** : Existing Road, **East**: Existing Road, **West** :: House of Sudarshan.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

మంత్రి వేముల సహకారంతో హెల్మెట్ల పంపిణీ

మెండోరాలో యువకులకు హెల్మెట్లు అందజేస్తున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌గౌడ్

మెండోరా, అక్టోబర్ 4: నియోజకవర్గ ప్రజలు భద్రతా ప్రయాణం చేసి ఇంటికి క్షేమంగా చేరుకునేలా రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు, హెల్మెట్లను అందజేస్తున్నారని వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణా నవీన్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మెండోరా పార్టీ కార్యాలయంలో బుధవారం ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారికి హెల్మెట్లను అందజేశారు. లైసెన్స్‌లు తమ వెంటే ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌గౌడ్, సావెల్ సొసైటీ చైర్మన్ మచ్చర్ల రాజారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మిట్టాపల్లి మోహన్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ చిన్నసాయి రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే షకీల్ పర్యటన

నవీపేట/రెంజల్, సెప్టెంబర్ 4: నవీపేట మండలంలో గురువారం ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమేర్ పర్యటిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వి.నర్సింగ్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభంగపట్నం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే షకీల్ ప్రారంభిస్తారని తెలిపారు.

అనంతరం మద్దేపల్లి, మట్టయ్యఫారం, అబ్బాపూర్(బి), అబ్బాపూర్(బి) తండా, జన్నేపల్లి గ్రామంలో జీపీ భవనాన్ని ప్రారంభిస్తారని, అనంతరం నవీపేటలో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రెంజల్‌లో నూతన గ్రంథాలయం భవనం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే షకీల్ భూమి పూజ చేస్తారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూమారెడ్డి, సర్పంచ్ రమేశ్‌కుమార్, మైనార్టీ జిల్లా నాయకుడు రఫీక్ తెలిపారు.